దరఖాస్తులను సకాలంలో ఆమోదించాలి: కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతార్త : టిఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులన్ని సకాలంలో ఆమోదించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాయలంలోని తన చాంబర్‌లో నిర్వహించిన టిఎస్ ఐపాస్ టీప్రైడ్ జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు టిఎస్ఐ పాస్ కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకై 1462 దరఖాస్తులు అనుమతులకై రాగా 1215 దరఖాస్తులకు అనుమతులను ఇచ్చినట్లు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులను ఆమోదించడంలో ఆయా శాఖల అధికారులు జాప్యం లేకుండా వారి వారి పరిధిలో తక్షణమే క్లియరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టిప్రైడ్ అమలులో భాగంగా షెడ్యూల్ కులాల వారికి 13 వాహనాలకు అనుమతులు ఇవ్వగా ఇందులో 7 ట్రాక్టర్లు, 5 మిని ట్రాలీలు ఒక కార్‌ను మంజూరు చేశారు. షెడ్యూల్డు తెగల వారికి 12 ట్రాక్టర్లు, 7 కార్లు, 6 మిని ట్రాలీల మంజూరుకు అనుమతించామన్నారు. ఇందులో మహిళలకు 45 శాతం సబ్సిడితో, పురుషులకు 35 శాతం యూనిట్లను కమిటి అనుమతిస్తూ మంజూరు చేశారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ బాబురావు, ఎల్డిఎం కాల్వ భాస్కర్,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ యాదయ్యగౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, ట్రాన్స్‌పోర్టు అధికారులు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఈవిఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి, మార్చి 31 ప్రభాతార్త : కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఉన్న ఈవిఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే గోదాము తనిఖీలో భాగంగా తాళంవేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను పొలిటికల్ పార్టీ వారి తో కలిసి రెవెన్యూ సిబ్బందితో తాళం తీయించి పరిశీలించారు. భద్రతలో ఏ మాత్రం అశ్రద్ధ తగదని, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రతిమూడు నెలలకు ఒకసారి ఈవిఎం గోదాములను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ వెంకటేష్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ మహబూబ్, వైఎస్ ఆర్‌టిపి అతికుల్ రహమాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదామును తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

పదో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,మార్చి 31 ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబందించి వెబ్ ఎక్స్ వర్చువల్ మీటింగ్ ద్వారా చీఫ్ సూపరిండెంటల్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి పరీక్షల్లో ఎట్టి పరిస్థితుల్లో మాస్ కాపీ జరగడానికి తావు ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి ఒక్కరు సంబందిత అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా ధరించవలసిందిగా సూచించారు. పరీక్ష రాయడానికి వస్తున్న విద్యార్థులను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటూ పరీక్ష గదుల్లో సరైన వెలుతురు గాలి, విద్యార్థులు కూర్చునే బెంచీలు ఉండేలా చూడాలన్నారు.పరీక్ష కేంద్ర పరిసరప్రాంతాల్లో 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల పూర్తి బాద్యత పరీక్ష కేంద్ర చీఫ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, ఎమ్మార్వోలు, ఎంఈఓలు పరీక్ష నిర్వహించే చీఫ్ సూపరిండెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుంది..

హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీమంత్రి డా.జి.చిన్నారెడ్డి

భిల్లాఘణపురం,మార్చి 31 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రకు శుక్రవారం ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, పీసీసీక్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.జి.చిన్నారెడ్డి ప్రచారం చేస్తూ ప్రతి ఊర్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తూ రైతు డిక్లరేషన్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, గ్యాస్ సిలిండర్లకు రూ.500, ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.12వేలు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రూ. 2500, ధరణి పోర్టల్ రద్దు ఇంటి సొంతింటి ఇళ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు, ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా రూ.5లక్షలు, ఇస్తామని, భూమిలేని ఉపాధి కూలీలకు ప్రతి ఏడాదికి రూ.12 వేల తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు చేసిన అభివృద్ధి ఫలాలు, బీఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రస్తుతం చేస్తున్న అవినీతి అరాచకాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ఏ గ్రామానికి వెళ్లిని కనిపిస్తాయని అన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆగారం తిరుమాలాయిపల్లి, అంతామిపల్లి, కొత్తపల్లి, కమలోద్దీన పూర్ గ్రామాల్లో యాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్, గణపురం మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ విజయలక్ష్మి, డా.నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డి.వెంకటేష్, ఎన్ఎస్‌యువై జిల్లా అధ్యక్షుడు రోహిత్, దిలీప్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, చరణ్, బెస్త నరేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, అనీల్ కుమార్, బాలరాజు యాదవ్, లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, వాస నాగేశ్వర్, అజీమ్, పి.శ్రీనివాసులు, శరవంద, చెన్నయ్య, ఎల్లగౌడ్, గౌస్ పాష, రాజమల్లయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ యాత్రలో పాల్గొన్న మాజీమంత్రి చిన్నారెడ్డి

పతేపూర్ మైసమ్మ వద్ద సకల సౌకర్యాలు..!

ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఆలయ ఆవరణలో పరిశీలిస్తున్న మంత్రి , ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు
- అటవీశాఖ నుంచి 6.5 ఎకరాలు తొలగించి దేవాదాయ శాఖకు బదలాయింపు
- భక్తుల సౌకర్యార్థం బడ్జెట్ హోటల్ నిర్మాణం
- కురుమూర్తి, మన్యంకొండ తరహాలో మైసమ్మ వద్ద ఏర్పాట్లు
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అధికారులతో కలిసి పర్యటించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయమైన పతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పర్యాట కశాఖ ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పర్యాటక, అటవి, దేవాదాయశాఖ అధికారులతో కలిసి నవాబ్ పేట మండలం కాకర్లపాడు గ్రామ పరిధిలోని ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పరిశీలించారు. ఇన్నాళ్లుగా మైసమ్మ ఆలయం చుట్టూ అటవి శాఖ ఆధ్వర్యంలో భూమి ఉండటం వల్ల ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లేకుండా పోయిందని మంత్రి తెలిపారు. అటవిశాఖ అధికారులతో ఈ అంశంపై పలు దఫాలు చర్చించి వెంకటాపూర్ వద్ద 24 ఎకరాల భూమిని అటవిశాఖకు అందించి మైసమ్మ వద్ద 6.5 ఎకరాల భూమిని అటవిశాఖ నుంచి దేవాదాయ శాఖకు స్వాధీనం చేశామన్నారు. ఇకపై అటవిశాఖ అధికారులు, సిబ్బంది దేవాదాయశాఖ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అటవిశాఖ నుంచి సేకరించిన ఆరున్నర ఎకరాల భూమిలో దేవాలయం అవసరాలకు, భక్తుల సౌకర్యాలకు అనుగునంగా వివిద నిర్మాణాలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం 6 అంతస్తులో బడ్జెట్ హోటల్ నిర్మిస్తామని, సుమారు 1200ల మంద ఒకేసారి వసతి సౌకర్యంతో పూజలు నిర్వహించుకునేందుకు వసతి గృహాలను తీర్చిదిద్దుతామన్నారు. జూబ్లిహిల్స్ పెద్దమ్మగుడి వద్ద ఉన్న తరహాలో భక్తుల సౌకర్యర్థం షెడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుమారు 50 బ్లాకుల్లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఆలయం ఎదుట ఉన్న స్థలంలో విశాలమైన షెడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రవేశ ద్వారం వద్ద ఆకట్టుకునేలా సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక దేవాలయాలు,పుణ్యక్షేత్రాలకు సీఎం కెసిఆర్ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి అద్భుతంగా తీర్చిదిద్దారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మన్యంకొండ కురుమూర్తి దేవాలయాల తరహాలో ఫతేపూర్ మైసమ్మ దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఫతేపూర్ మైసమ్మ వద్ద సకల సౌకర్యాలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన స్పష్టం చేశారు.

పర్యాటకశాఖ మంత్రికి కృతజ్ఞతలు...

ఇన్నాళ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోని ఫతేపూర్ మైసమ్మ వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అనేక ఏర్పాట్లు, అభివృద్ధి పనులు చేస్తున్న పర్యాటకశాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. పర్యాటక, దేవాదాయశాఖలతో పాటు అనేకమంది దాతలు సైతం మైసమ్మ దేవాలయం వద్ద అభివృద్ధి కోసం తమవంతుగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.

మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం...

అంతకు ముందు ఫతేపూర్ మైసమ్మ దేవాలయానికి విచ్చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మంత్రి దంపతులకు దేవాలయ పాలకవర్గ సభ్యులు పట్టు వస్త్రాలను, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ ఎండి మనోహర్, జిల్లా అటవిశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పర్యాటకశాఖ అధికారి యు. వెంకటేశ్వర్లు, ఎంపిపి అనంతయ్య,జడ్పీటిసి రవిందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపిపి సంతోష్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ నరసింహులు, అధికారులు ఉన్నారు.

జంగిల్ సఫారీ సందర్శనలను ప్రారంభిస్తాం:మంత్రి శ్రీనివాస్‌గౌడ్

కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు నుండి పతేపూర్ మైసమ్మ దేవాలయం వరకు జంగిల్ సఫారీ, దేవాలయ సందర్శనలను ప్రారంభించ¨నున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల నిమిత్తం శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులతో కలిసి సందర్శించిన అనంతరం ఆయన ఫతేపూర్ నుండి కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు వరకు అటవిమార్గంలో పయనించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ఎకో అర్బన్ పార్కుకు 6.కి.మీ దూరంలో దట్టమైన అడవి ప్రాంతంలో నిర్మించిన గోల్ బంగ్లాను ఆయన సందర్శించారు. పర్యాటకులు కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు గుండా దట్టమైన అటవి ప్రాంతంలో ప్రయాణిస్తూ ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్దకు సఫారీలో వెళ్లే విధంగా రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు అడవిలో గుట్టమీద అడ్వెంచర్ యాక్టివిటీతో పాటు, ఒకచోట రెస్టారెంట్, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని,ఇంకా పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఉదండాపూర్, కర్వెన రిజర్వాయర్లకు పాలమూరు, రంగారెడ్డి సాగునీరు వస్తే అక్కడి నుండి నీటిని సులభంగా కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు, అదేవిధంగా ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్దకు తీసుకురావడంతో పాటు, హన్వాడ, చిన్నదర్పల్లి చెరువులు, మహబూబ్‌నగర్ ట్యాంక్ బండ్ నింపే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. మంత్రి వెంట రాష్ట్ర పర్యాటక శాఖ ఎండి మనోహర్, ఓఎస్డీ సత్యనారాయణ, జిల్లా అటవిశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పర్యాటకశాఖ అధికారియు. వెంకటేశ్వర్లు ఉన్నారు.

బ్రిటిష్ వారితోనే పోరాడినం బిజెపితోనే పోరాడలేమా?

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

గద్వాల ప్రతినిధి, మార్చి 31 ప్రభాతార్త : ఏఐసిసి పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారంగా, రాహుల్‌గాంధి అనర్హత వేటు వేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు ప్రారంభం సందర్భంగా విలేఖరుల సమావేశం జరిగింది. ఈ విలేఖరుల ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధికి అనర్హత వేటు వేయడం లేదు. ప్రజాస్వామ్యానికి, మానవత్వాన్ని చంపడమే, కోర్టు ఇచ్చిన తీర్పుకు మేముకానీ కావాలనే దురుద్దేశ్యంతో బిజెపి కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధికి రాజకీయంగా ఎదగకుండా ఉండడానికి ఇలాంటి నీఛమైన చర్యలు తీసుకున్నారు. రాబోయే కాలంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వానికి సరైన సమయంలో బుద్ధి చెప్పాలని కోరుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ, ఎంఐఎం పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీలు అన్ని బిజెపికి ఆర్ఎస్ఎస్‌కు సహకారంగా పని చేస్తున్న పార్టీలు ఇలా ఎన్నిపార్టీలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడించలేరని చెప్పారు. కార్యక్రమంలో శంకర్, నారాయణ్‌రెడ్డి, ఉమాదేవి, విరుబాబు, షేక్ జమాల్, రాజేంద్ర, వెంకటేష్, ఇలియాస్, శ్రీకాంత్‌గౌడ్, రఘునాయుడు, మభశ, అలెగ్జాండర్, నందు, విజయ్‌కుమార్, శివరాజ్, కిఫాయత్, రాము, జాంగీర్, హఫీజ్, మైను, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి...

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా మున్సిపాలిటిలోని ప్రతి భవనానికి ప్రాపర్టీ ట్యాక్స్ లెక్కించి వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఉదయం నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటికి ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని, ఆదాయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఇన్‌చార్జి యాదయ్య మున్సిపాలిటికి సంబంధించిన 2022-2023 సవరణ బడ్జెట్‌తో పాటు 2023-24 సంవత్సరానికి బడ్జెట్ అంచనా ఆదాయం, వ్యయంపై రూపొందించిన నివేధికను సభ్యులకు చదివి వినిపించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.22 కోట్ల 66లక్షల 22వేలతో బడ్జెట్ ఆమోదం చేసుకున్నారు. ఇందులో ఏప్రిల్ 1 2023 నాటికి ప్రారంభ నిల్వ 18.01లక్షలు చూపించారు. 2023-24లో సాధారణ ఆదాయం 794.50 లక్షలు ఉంటాయన్నారు. అంచనా క్యాపిటర్ ఆదాయ వ్యయములు, డిపాజిట్లు, గ్రాంట్లు 1468.52 లక్షలు ఉండబోతుంది. 2023-24 సంవత్సరానికి అంచనా వ్యయం 2157.64 లక్షలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మున్సిపాలిటికి ఆదాయ వనరులు పెంచుకోవడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఉన్న మొత్తం ఇండ్లకు ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని రావాలని, ఇళ్లతో పాటు వ్యాపార సంస్థల నుంచి రావాల్సిన ట్యాక్స్‌ను వంద శాతం వసూలు చేయాలన్నారు. దీనికి తోడు ఫంక్షన్‌హాల్ వంటివి నిర్మించి వాటి నుంచి ఆదాయం పొందాలన్నారు. మున్సిపాలిటిలోని అన్ని ప్రజా మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకొచ్చి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సూచించారు. మున్సిపాలిటిలో కొత్తగా కలిసిన గ్రామ పంచాయతీలు, కొత్తగా ఏర్పడిన కాలనీలపై ఎక్కువ శ్రద్ధ పెట్టి మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి అధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటిలో తాగునీరు సరిగ్గా రావడం లేదని, రోడ్లు ఊడ్చే కార్మికులు సైతం సరిపడ లేరని, వార్డుల్లో చిన్న చిన్న మరమ్మత్తులు చేయించడానికి సైతం నిధులు నివ్వడం లేదని మున్సిపల్ కౌన్సిలర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ అన్ని అంశాలపై వేరుగా సమీక్షిస్తానని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ బాబురావు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అంధత్వ నివారణ సమాజాన్ని స్థాపిద్దాం..:జడ్పీ వైస్ చైర్మెన్

కొత్తకోట,మార్చి 31 ప్రభాతవార్త: అంధత్వ రహిత సమాజాన్ని స్థాపించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎంబీ చర్చి వద్ద కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రెండవ విడత కంటి వెలుగు ప్రవేశపెట్టారని,కంటిపరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు అవసరమైతే ప్రిస్క్రిప్టెడ్ అద్దాలు వారంరోజుల తరువాత అద్దాలను అందజేస్తారన్నారు.13,14, 15 వార్డులకు సంబందించిన కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సెన్ సుకేశిని, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుట్టను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎర్రశేఖర్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31, ప్రభా తవార్త: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఎర్రగు ట్టలో డబుల్ బెడ్రూం ఇండ్లను టీపీసీసీ ఉపా ధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ శుక్రవారం సందర్శించారు. ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందన్నారు. అనంతరం ఉర్దూ ఘర్, షాదిఖానాను పరిశీలించారు. కొందరు కౌన్సిల ర్లు తమ స్వలాభం కోసం డబుల్ బెడ్రూం ఇండ్లను కిరాయికి ఇచ్చినట్లు ఆరోపించారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. ఊర్దూ ఘర్, షాదీఖానా ను శిథిలావస్థలో చేరిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు మీనాజ్, బుక్క వెంకటేశం, రఘు, రమేశ్, రాఘవేందర్, సునిల్, అనిల్, లక్ష్మణ్, శ్రీను, ఆసిఫ్ పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి మద్దతివ్వండి..

- గతంతో పోల్చితే జడ్చర్ల రూపు రేఖలు మారాయి..
- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- రూ.1844.32లక్షలతో మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త: గతంలో పోల్చితే జడ్చర్ల పట్టణ రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్లలో చాలా వరకు మార్పులు చోటుచేసుకున్నాయని, విశాలమైన రోడ్లు, ఇంటింటికీ తాగునీటి సరఫరా జరుగుతున్నదన్నారు. మిషన్ భగీరథతో త్వరలోనే 100శాతం పైప్‌లైన్ పెండింగ్ పనులు పూర్తి చేసి నీటి సరఫరా అందిస్తామన్నారు. అతర్గత సీసీ రోడ్డు, మౌలిక వసతుల కల్పనతోపాటు పార్కులను అభివృద్ధి చేయడంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నదన్నారు. స్వరాష్ట్రంలో ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాయన్నారు. మున్ముందు మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు. అంతకముందు కలెక్టర్ జి రవినాయక్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం జడ్చర్ల మున్సిపాలిటీ 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించిన రూ.1844.32లక్షల బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పట్టణంలో పలు ప్రారంభోత్సవాలు.. జడ్చర్ల పట్టణంలో న్యూ బస్టాండ్ కృతుంగా రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం తాలూకా క్లబ్ రోడ్లలో అమ్మపల్లికి చెందిన ఉపేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. 23వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ పార్

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త: జడ్చర్ల న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది జి విశ్వేశ్వర్ ఘన విజయం సాధించారు. శుక్రవారం జడ్చర్ల న్యాయస్థానంలో జరిగిన అధ్యక్ష, కార్యదర్శి, గ్రంథాలయ కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది డి తిరుపతి ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా కే నర్సింహులు గెలుపొందినట్లు తెలిపారు. ఎన్నికల్లో 65 ఓట్లకుగానూ 58 ఓట్లు పోలైనట్లు తెలిపారు. విశ్వేశ్వర్‌కు 53ఓట్లు , ప్రత్యర్థికి 3ఓట్లు రాగా, 2 ఓట్లు చెల్లనివిగా ప్రకటించారు. ప్రధాన కార్యదర్శికి 47ఓట్లు రాగా ప్రత్యర్థి యాదిరెడ్డికి 11ఓట్లు వచ్చినట్లు తెలిపారు. గ్రంథాలయ కార్యదర్శి నర్సింహులుకు 53 ఓట్లు రాగా ప్రత్యర్థి నర్సింహారెడ్డికి 5ఓట్లు వచ్చాయన్నారు. ఉపాధ్యక్షుడిగా శంకరాచారి, కార్యదర్శిగా రాములు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా ఎండీ అమీనొద్దిన్ , ఈసీ మెంబర్లుగా జి సత్యం, వి శ్రీశైలం, ఎస్ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు ఎన్నికల అధికారికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జి.విశ్వేశ్వర్ శివకుమార్ కె.నర్సింహులు

శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో వెలిసిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయాభివృద్ధి కమిటీ, సేవలందించుటకు నూతన దేవాలయ అభివృద్ధి కమిటీని దేవాలయ శాశ్వత సభ్యులు శుక్రవారం ఆలయంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఆకారపు విశ్వనాథం, ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి పాండురంగయ్య, శివశంకర్, ఆలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కార్యదర్శిగా ఇందుర్తి శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కోశాధికారిగా దొడ్ల ఇందూమతి, సలహాదారులుగా జటమోని నరసయ్య, గౌరవ అధ్యక్షులుగా వలిశెట్టి లక్ష్మి శేఖర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా బండారు శ్రీనివాస్‌రెడ్డి, వరలక్ష్మి, బాలస్వామి, దొడ్ల నారాయణరెడ్డి, హకీం రాజేష్, లలిత, శారదమ్మ, రవికుమార్, విట్టలయ్యలను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2023-25 వరకు దేవాలయాభివృద్ధి, నిత్య పూజలు, నిత్య అన్నదానం, గోశాల, బాల కళ్యాణ ఆశ్రమం విద్యార్థుల సంరక్షణ, పలు సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత...

వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త: క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ సూచన మేరకు క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ పరిధిలోని కొట్ర గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలోని 72 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, 17 జామెట్రి బాక్స్‌లను పాఠశాల పూర్వ విద్యార్థి, క్లాస్‌మెట్ క్లబ్ హెల్త్ రిప్రజెంటేటివ్ డాక్టర్ నాగార్జున జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, క్లాస్‌మెట్ డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిళ్లకు గురికాకుండా ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో శోభన్‌బాబు, కిషన్, జయ్‌కుమార్, రామారావుతో పాటు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి తై-బజార్ వేలం రూ.25లక్షలు

-మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ పరిధిలో తై-బజార్ వేలం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి వేలంలో 5 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.21లక్షలు నిర్ణయించగా పి.శ్రీనివాస్‌గౌడ్ రూ.25లక్షలకు వేలం పాట పడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ గత సంవత్సరం రూ.20.27లక్షలకు పలుకగా ఈ యేడాది రూ.25 లక్షలకు దక్కించుకున్నారు. ఇట్టి నిధులు మున్సిపాలిటి అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశిత్‌కుమార్, మేనేజర్ రాజకుమారి, కౌన్సిలర్లు, సభ్యులు సైదులుగౌడ్, మీర్ తాహేర్‌అలీ, అభిలాష్‌రెడ్డి, రాంరెడ్డి, జితేందర్, మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్‌ఘాతంతో రైతు మృతి..

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: విద్యుత్ ఓ రైతు ప్రాణం తీసింది. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకొంది. ఎస్ఐ భగవంతరెడ్డి కథనం ప్రకారవ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన రైతు మన్యం(56)ది రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద రైతు కుటుంబం. అయితే మన్యం ఎప్పటిలాగానే తన వ్యవసాయ పొలానికి నీళ్ళు పెట్టడానికి పొలం వద్దకు వెళ్ళాడు. పొలానికి సరఫరా అయ్యే విద్యుత్ అకస్మాత్తుగా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ ఎందుకు పోయిందో తెలుసుకోవడానికి సమీపంలోని ట్రాన స్ఫార్మర్ వద్దకు వెళ్లి అక్కడ చెక్‌చేస్తుండగా విద్యుత్‌షాక్ తగలి అక్కడికక్కడే మన్యం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకొన్న మృతుడి కుటుంబసభ్యులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈవిషయం తెలుసుకొన్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి శవపంచనామ నిర్వహించారు. అనంతరం పోస్టు మార్టమ్‌నిమిత్తం మన్యం మృతదేహాన్ని జిల్లా అసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని ధర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అందరితో కలసి మెలసి ఉండే రైతు మన్యం మృతితో గ్రామంలో విషాదం అలుముకొంది.

10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు..

విద్యార్థులకు పరిక్ష సామగ్రి పంపిణీ

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: దేవరకద్ర మండల పరిషత్ ఉర్దూమీడియం పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు సభ్యురాలు హమీదాబేగం ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పరిక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ విద్యార్థులు ఓ లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. పరిక్షల సమయంలో విద్యార్థులు ఎట్టి పరిస్థితిలో వత్తిడికి లోను కాకూడదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలతో పాటు తల్లితండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. అనంతరంవిద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ, ఉపాధ్యాయుడు హుస్సేన్‌తో పాటు మైనార్టీ నాయకుడు ఇనాయత్‌అలి, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక..

మక్తల్, మార్చి31 ప్రభాతార్త: తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీనివాసులు, సిహెచ్, ఐలయ్య ఆదేశాల మేరకు ఏప్రిల్ 2న, మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో నారాయణపేట షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ ఎంపికలను మహిళలకు, బాలికలకు, పురుషులకు, బాలురకు నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, గౌరవ అధ్యక్షుడు తాన్‌సింగ్ శుక్రవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ జిల్లాస్థాయి ఎంపికలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను, క్రీడాకారిణిలను ఎంపిక చేసి, ఏప్రిల్ చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని వారు తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడలలో ఆసక్తిగల నారాయణపేట జిల్లాలోని మహిళలు, బాలికలు, పురుషులు, బాలురు తమ ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఉదయం 9 గం.లకు మక్తల్ స్టేడియం గ్రౌండ్స్‌లో హాజరు కావాలని వారు తెలిపారు. ఈ ఎంపికలను నిర్వహణ కార్యదర్శులు పీఈటీలు, విష్ణువర్ధన్‌రెడ్డి, అంబ్రిష్, రమేష్‌కుమార్, దామోదర్ నిర్వహిస్తారని కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. ఆసక్తి గలవారు 7702713139ను సంప్రదించాలని వారు తెలిపారు.

మన్యంకొండలో వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం..!

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరాముడి పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామి ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా గురువారం దేవస్థానంలో స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగా వైభవంగా జరిగింది. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దేవస్థానం గర్భగుడి నుండి శేషవాహనంపై హనుమద్దాసుల మండపం వరకు ఊరేగింపుగా తీసుకవచ్చారు. అనంతరం హనుమద్దాసుల మండపంలో పురోహితుల వేధమంత్రాలు, సన్నాయివాయిద్యాల మద్య ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ పట్టాభిషేకాన్ని చూసి తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ స్వామి వారికి మహామంగళహారతి ఇచ్చారు. స్వామి వారి పట్టాభిషేకం అనంతరం మన్యంకొండలో స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని మళ్లీ గర్భగుడిలోకి తీసుకెళ్ళి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హారతి ఇస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్

మన్యంకొండలో అఖండ భజన చేస్తున్న భజనమండలి సభ్యుల

దేవస్థానంలో 24 గంటల అఖండభజన..

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరాముడి పట్టాభిషేకం కార్యక్రమం సందర్భంగా 24 గంటల అఖండభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓబులాయపల్లి, కోటకద్ర గ్రామాల భజనమండలి సభ్యుల అధ్వర్యంలో ఈ అఖండభజన నిర్వహించారు.

దేశ చరిత్రలోనే అప్రజాస్వామ్య పాలన..!

- అతిపెద్ద అదానీ స్కాంపై విచారణకు మోడీకి ఎందుకు భయం

- కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త: ప్రపంచ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద అదానీ స్కాంపై విచారణకు మోడీ ఎందుకు భయపడుతున్నారని, దేశ చరిత్రలోనే అప్రజాస్వామిక పాలన కొనసాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సొంత పార్టీ నేతలపై విచారణ చేయించి మంత్రులను సైతం జైలుకు చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. రాహుల్ గాంధీకో రెండేండ్ల జైలు శిక్ష విధించడం, మరునాడే లోక్‌సభ సెక్రెటేరియట్‌పై అనర్హత వేటు వేయడం పథకం ప్రకారమే జరిగిందన్నారు. 2019 కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ దొంగలకు మోదీ అని పేరు ఎలా వచ్చిందని నీరవ్ మోదీ, లలిత్ మోదీ పేర్లను ప్రసంగించారు తప్ప, మోదీలందరూ దొంగలే అని తన ప్రసంగంలో ఎక్కడా అనలేదన్నారు. రాహుల్ మాట్లాడింది కర్ణాటకలో అయిదే, కేసు నమోదు చేసింది గజరాత్‌లోని సూరత్ పరిధిలోకి రాని వ్యవహారమన్నారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు పరువునష్టం కేసులో ఎవరికి శిక్ష పడలేదన్నారు. పార్లమెంట్‌లో అదానీ అవినీతిని ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారన్నారు. మోదీ చర్యలకు భయపడేది లేదని, ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతా రాఘవేంద్రరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అక్తర్, ప్రధాన కార్యదర్శులు సిరాజ్ ఖాద్రి, లక్ష్మీనారాయణ, ప్రచారా కార్యదర్శి బెనహర్, పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కొండాజగదీశ్వర్, నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం...

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త: నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపాలన్నదే తన లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగారు కానీ అన్ని వనరులు ఉన్న దేశం భారతదేశమని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ఆ దిశగా ఐక్యత ఫౌండేషన్ స్థాపించి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని గొల్లొనిపల్లి, మర్రిగుంతతాండ, పెరుమాళ్లకుంట తాండల్లో రాఘవేందర్‌రెడ్డి పర్యటించి మైసమ్మపల్గుతాండలో ఆంజనేయస్వామి దేవాలయ స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. మర్రిగుంత తాండ ఆంజనేయస్వామి దేవాలయానికి మెటల్ రోడ్డు పనులను ప్రారంభించారు. పెరుమాళ్లకుంట తాండకు మెటల్ రోడ్డు పనులు పూర్తి కావడంతో గ్రామస్తులతో కలిసి రోడ్డును ప్రారంభించారు. గొల్లొనిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలాభివృద్ధి అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి వచ్చి గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్న రాఘవేందర్‌రెడ్డి సేవలు మరువలేనివని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుజ్జిదేశ్యనాయక్, నాయకులు యాదయ్య, సామేల్, రాజు, చందర్, సక్రు, రమేష్, చందులాల్, భాస్కర్, బద్రి, గంగాధర్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

షర్మిల అరెస్ట్ అప్రజాస్వామికం..

- వైఎస్ఆర్‌టీపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి

- నిరసనగా భూత్పూర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్సీ ఎపర్ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వచ్చిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలో షర్మిల అరెస్టును నిరసిస్తూ స్థానిక నాయకులతో కలిసి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సరోజ్‌రెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారంలో చాలా మంది ప్రభుత్వ పెద్దలు ఉన్నారని, వారందరినీ వదిలేసి చిరు ఉద్యోగులను బలి చేయడం కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించేందుకు టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన మహిళా నేతను అరెస్టు చేయడం చట్ట విరుద్ధమన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన షర్మిలపై లుక్ అవుట్ నోటీసు జారీ చేయడానికి తాను ఏమైనా క్రిమినలా అని ప్రశ్నించారు. ఆమె ఇంటి చుట్టూ పోలీసులను పెట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ యువజన అధ్యక్షుడు కాట్రావత్ ఆనంద్‌నాయక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గడ్డం యాదయ్య, నాయకులు రఘురెడ్డి, మహేందర్, కాట్రావత్ రాజు, మల్లేష్, భాస్కర్, రమేశ్, కృష్ణయ్య, రాములు, ఇక్బాల్, ఆదిల్ పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సరోజ్‌రెడ్డి, నాయకులు

సొసైటీ అభివృద్ధికి కృషి...

వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త: సింగిల్‌విండో సొసైటీని ప్రగతి బాటలోకి తీసుకొస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భాస్కర్‌రావు మాట్లాడుతూ రూ.33కోట్ల దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలను రైతులకు అందించామని, రూ.2.70కోట్ల ఎల్‌టీ లోన్స్ అందించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే వెల్దండ సింగిల్‌విండోను మొదటి స్థానంలో నిలుపామని, 64 మంది 91లక్షలు, పెండింగ్ ఖాతాలో ఉన్నాయని, వన్‌టైం సెటిల్‌మెంట్‌కు అవకాశం ఉన్నాయన్నారు. రైతులకు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రగతి బాటలోకి నడవాలన్నారు. జులై నెల నుంచి 44వ ప్రకారం సొసైటీలో బదిలీలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన రుణాలను సకాలంలో వసూలు చేసేందుకు రైతులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు నాగులునాయక్, శేఖర్ ముదిరాజ్, మట్ట వెంకటయ్యగౌడ్, నరేష్, రాఘవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో మెసేంజర్‌గా విధులు నిర్వహిస్తున్న కళావతమ్మ పదవి విరమణ పొందారు. కళావతమ్మను శాలువాలతో సన్మానించి రూ.1లక్ష చెక్కును అందించారు.

కళావతమ్మకు చెక్కును అందజేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు

మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితిరెడ్డి

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖార్జుర పండ్ల పంపిణీ

కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి, తోటపల్లి, పంజుగుల, లింగసానిపల్లి గ్రామాల్లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేసే ముస్లిం సోదరుల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన ఖార్జుర పండ్లను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం సందర్భంగా ప్రతి రోజు తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్షల్లో ఉంటారని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతుగా ఖార్జుర పండ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఖార్జుర పండ్లను పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మహారాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీకి ఘనస్వాగతం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి31, ప్రభాతవార్త: తెలంగాణ ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా పాలమూరులో జరిగే సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన మహారాష్ట్ర బీజేపీ మహిళామోర్చా జనరల్ సెక్రెటరీ అశ్వినికి శుక్రవారం ఘనస్వాగతం పలికారు. ఈమేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బీజేపీ మహిళా మోర్చా నేతలు కలిసి ఆమెకు ఘనస్వాగతం పలికారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

రూ.2300 ధర పలికిన పాతసోన ధాన్యం

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 8 కింటాళ్ళ పాతసోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ పాతసోన ధాన్యానికి అత్యధికంగా రూ.2300 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 32 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ దాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ధాన్యానికి అత్యధికంగా రూ.2010 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 6 కింటాళ్ల హంస దాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ధాన్యానికి రూ.1651 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 57 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు రూ.6139 ధర పలికింది. అతి తక్కువగా రూ.6091 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం

కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో టీడీపీ ఇంటింటి ప్రచార కార్యక్ర మాన్ని టీడీపీ పార్టీ నియోజక వర్గ కోఆర్డినేటర్ యాదిలాల్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ స్థాపించినప్పటి నుంచి ప్రజలకు చేసిన పనులు, అభివృద్ధి సంక్షేమ పథకాలు, టీడీపీ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు, అన్ని ఇండ్ల స్థలాలు, పక్కా ఇండ్లు ప్రజలకు వివరిస్తూ ఇంటింటి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి టీడీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏం.తిమ్మయ్య, ఎండీ.ఖాజా, భాస్కర్‌గౌడ్, ఎన్.రమేష్‌బాబు, అయ్యన్న తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాలతో జీవన ప్రమాణ స్థాయి మెరుగు

అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు డి. చంద్రకళ

తెల్కపల్లి, మార్చి 31 ప్రభాతార్త : చిరుధాన్యాలతో చిన్నారులకు పోషక విలువలతో పాటు సంపూర్ణ ఆరోగ్యం జీవన స్థాయి మెరుగవుతుందని అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు డి. చంద్రకళ అన్నారు. శుక్రవారం పోషణ పక్షంలో భాగంగా సి

ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

◆జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల పై జరిగిన అఘాయిత్యాలు, దౌర్జన్యాలపై పకడ్బందిగా కేసులు నమోదు చేయడమే కాకుండా బాధితులకు నష్టపరిహారం విషయంలో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 2016 డిసెంబర్ నుంచి 2022 నాటికి నమోదైన కేసుల్లో మొదటి స్టేజిలో 328 కేసులకు గాను 313 కేసులు రూ.1.87కోట్లు మొదటి స్టేజిలో పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 2 కేసులు తిరస్కరించగా 13 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. బాధిత కుటుంబలో ఒకరికి ఉద్యోగ కల్పన విషయంలో 4వ తరగతి హోదాలో ఉద్యోగం కోరుకునే అర్హులైన వారికి ఉద్యోగం కల్పించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులకు లీజులకు ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు కోళ్ల శివ కలెక్టర్‌ను కోరారు. మన్ననూర్ రెసిడెన్షియల్‌లో మృతి చెందిన నిచత కుటుంబానికి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. స్పందించిన కలెక్టర్ ఇప్పటికి విచారణ జరుగుతుందని, శాఖ పరంగా సైతంవిచారణ జరుగుతున్నందున అది పూర్తయ్యాక న్యాయం జరగలేదని భావిస్తే అప్పుడు తప్పకుండా కమిటీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కె.మనోహర్,ఎస్సీ సంక్షేమశాఖ జిల్లా అధికారిరాంలాల్, ఆర్డీఓలు,డీఎస్పీలు, జిల్లా అధికారులు సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ పి.ఉదయ్‌కుమార్

ఎమ్మెల్సీని అభినందించిన మంత్రి

ఎమ్మెల్సీలను అభినందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,మార్చి 31 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన చల్లా వెంకట్‌రామిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, కురుమయ్య గారి నవీన్ కుమార్‌లను శాసనమండలి చైర్మెన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, ఛాంబర్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు తరుపున పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సేవా సమితి సభ్యులు అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులుపొనుగోటి రవీందర్‌రావుకుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మిసేవాసమితి సభ్యులు వెంకటయ్య, నాగరాజుగౌడ్, భూత్కూరి మల్లేష్, కడారి రవీందర్, అర్జున్, బాల్‌చందర్, జంగయ్య,శ్రీనివాసులు,విజయ్‌కుమార్,తౌర్య, కిరణ్, రామారావు, సహాదేవ్ తదితరులు ఉన్నారు.

తడి పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

వనపర్తి టౌన్,మార్చి 31 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని ఇందిరా కాలనీ 5వ వార్డులో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్,మున్సిపల్‌కమీషనర్ విక్రంసింహారెడ్డి అధ్యక్షతన వనపర్తి మున్సిపాలిటీ 5వ వార్డులో తడి పొడి చెత్త విషపూరిత చెత్తపై ప్రజలకు మహిళా సంఘాలఆర్పీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగాల బారిన పడకుండా ఇంటి చుట్టుపక్కల ఇంటి ఆవరణలో చెత్త బయట వేయ కుండా మున్సిపల్ ట్రాక్టర్లకు, ఆటోలకు,తడి పొడి చెత్తను వేరు చేసి మున్సినల్ ట్రాక్టర్లకు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,శాంతి,రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమమహేశ్వర్ రెడ్డి, బాలరాజు, ఆర్పీలు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీదారులకు వెండి పథకాలు

వెయిట్ లిఫ్టింగ్ చేస్తున్న దృశ్యం

భిల్లాఘణపురం,మార్చి 31 ప్రభాతవార్త:మండల కేంద్రంలోని స్థానిక ఆంజనే యస్వామి ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన 40 కిలోల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు ఇరవై మంది యువకులు పాల్గొన్నారు.మొదటి బహుమతి మొండి ఆంజనేయులు ముదిరాజ్ 6తులాల వెండి పథకం చిట్యాల మణెమ్మ తండ్రి వెంకటయ్య 1వ వార్డు మెంబర్ కుమారుడు లింగస్వామి పటేల్ అందజేశారు. 2వ బహుమతి గొనెల శివకృష్ణ కు నాలుగున్నరన తులాల వెండి పథకం పాలవాది శ్రీనివాసులు, పాలవాది రాజు అందజేశారు.హరికృష్ణ 3వ బహుమతి 3తులాల వెండి పథకం కమ్మరి రమేష్ అందజేశారు.గత రెండుసంవత్సరాల నుండిపైన పేర్కొన్న దాతలు బహుమతులు అందజేస్తున్నారు.

వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా మోహన్ యాదవ్

వనపర్తి టౌన్,మార్చి 31 ప్రభాతవార్త: వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్ష ఎన్నికల్లో మోహన్ కుమార్ యాదవ్ 52ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. శుక్రవారం వనపర్తి బార్ అసోసియేషన్ లో జరిగిన ఓటింగ్ లో పలువురు న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్ మిగతా పదవులు ఏకగ్రీవం కాగా అధ్యక్ష పదవి కోసం న్యాయవాదులు మున్నూరు రవీందర్, మోహన్ యాదవ్ లు పోటీపడ్డారు. ఎన్నికల అధికారులుగా డి.అశోక్‌రావ్, వెంకటరమణ లు వ్యవహరించారు. వనపర్తి బార్ అసోసియేషన్ లో మొత్తం 198మంది న్యాయవాదులు ఉండగా 1320మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్నూరు రవీందర్ కు 40ఓట్లు రాగా, మోహన్ యాదవ్ కు 92ఓట్లు వచ్చాయి. దీంతో 59ఓట్ల తేడాతో మోహన్ యాదవ్ వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్ యాదవ్‌ను అభినందిస్తున్న న్యాయవాదులు

చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

◆మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డి ◆ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డి

తెల్కపల్లి, మార్చి 31 ప్రభాతార్త: చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమని మార్కెట్ కమిటి డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదవాలని సూచించారు.2022 సంవత్సరం పాలిసెట్‌లో తెలంగాణ రాష్ట్రంలో10వ ర్యాంక్ సాధించిన సౌమిత్ విద్యార్థికి 1 లక్ష 116ల నగదు, పదవ తరగతిలో పది పాయింట్లు సాధించిన శ్రీలేఖ అనే విద్యార్థికి రూ. 5116 నగదు బహుమతులను పాఠశాల డైరెక్టర్ బాలమణి బచ్చన్న అందజేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థి ప్రిన్సిపల్‌గా శ్రీ వర్షిణితో పాటు 48 మంది విద్యార్థి ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులకు మార్కెట్ కమిటి డైరెక్టర్‌నిర్మల లక్ష్మారెడ్డి, సాయిబాబు, పాఠశాల హెచ్‌ఎం వెంకటేష్,కరస్పాండెంట్ సురెందర్‌రావు,డైరెక్టర్ బాలమణి, బచ్చ న్నలు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డితోపాటు సాయిబాబు, కరస్పాం డెంట్ సురెందర్‌రావు,డైరెక్టర్ బాలమణి, బచ్చన్న, ప్రధానోపాధ్యా యులు వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తున్న డైరెక్టర్ బాలమణి బచ్చన్న

10వ తరగతి పరీక్షలు సజావుగా జరగాలి

●మండల ప్రత్యేక అధికారి కొండల్ రావు

భిల్లాఘణపురం,మార్చి 31 ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని శుక్రవారం 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డీఎం కొండల్‌రావు స్థానిక ఎంపీడీఓ విజయ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తాగునీరు సౌకర్యం కల్పించాలని పంచాయితీ కార్యదర్శి ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో పరీక్ష కేంద్రం నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సరిపోయిన విధంగా ఫర్నిచర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తరగతి గదుల్లో వెలుతురు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మద్యాహ్న భోజనం స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. జల్లాఘనపురం లో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి దోషాల గల వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేస్తారని అన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం సిఫారసు చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు కంటిని పరీక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంఈఓ ఉషారాణి, పంచాయితీ కార్యదర్శి రవితేజ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి కొండల్‌రావు

పౌరుల హక్కులపై అవగాహన

మక్తల్, మార్చి 31 ప్రభాతార్త: జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో,గ్రామాలలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైట్స్‌డే కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు ప్రతినెల చివరి రోజున సంయుక్తంగా వివిధ గ్రామాలలో ప్రజలకు, గ్రామపెద్దలకు, యువకులు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి, తమ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎలాంటి మూఢనమ్మకాలు లేకుండా కుల,మత వర్గ బేధాలు లేకుండా అందరూ సమానమే అని ప్రభుత్వ ఆస్తులు అందరికి సమానంగా వర్తిస్తాయని అందరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కలిసి మెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని సూచించారు. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాలలో ప్రజల హక్కుల గురించి ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటినిచట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అధికారులు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పౌరుల హక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయండి

వీపనగండ్ల,మార్చి 31 ప్రభాతవార్త: మహనీయుల విగ్రహాల దగ్గర శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 5నుంచి30 వరకు నిర్వహించే పూలే అంబేద్కర్ బైక్ యాత్రలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. మండల అధ్యక్షకార్యదర్శులు శరత్, మురళీ మాట్లాడుతూ ప్రతి ఏటా డా.బాబు జగ్జీవన్‌రావు జయంతి,మహాత్మజ్యోతిరావు పూలేజయంతి, డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతుల సందర్భంగా మహనీయుల జీవితాల స్ఫూర్తిని దళిత, బడుగు బలహీన వర్గాలకు తెలియజేసి చైతన్యం చేయడం కోసం సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు, ఆత్మ గౌరవసభలు, పూలే అంబేద్కర్ సందేశ్ యాత్రలు, నీలి దండు కవాతులు నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో బారత రాజ్యాంగానికి మనువాదాలతో పెను ప్రమాదం పొంచి ఉందని, బారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వాలు పేదలకు ఉపాధిని దూరం చేస్తుందని అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయడానికి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. దేశం,రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారినికి నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. మండలంలో కెవిపిఎస్ కార్యకర్తలు,అభ్యుదయ వాదులు సామాజిక సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ సందేశ్ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నాగేష్, వెంకటేష్, రఘు,నవీన్,రాముడు,రాము,అంబేద్కర్ సంఘం నాయకులు సహదేవుడు, రాముడు పాల్గొన్నారు.

బైక్ సందేశ్ యాత్రల కరపత్రాలను విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బి.భాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిందం కృష్ణయ్య అధ్యక్షతన ఎన్నికల అధికారిగా రాంగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష ఎన్నికతో పాట అన్ని శాఖలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జె.నరేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరి ఎం.నాగరాజు, జాయింట్ సెక్రటరి ఎస్.జయంత్‌కుమార్,ట్రెజరరిగా బి.మల్లేష్‌యాదవ్, లైబ్రేరియన్‌గా కె.ఆంజనేయులు,ప్రెస్ సెక్రటరిగా ఎ.రాంగోపాల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక కార్యక్రమానికి సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎ.కుమారస్వామి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు ముఖ్య అతిథులుగా హాజరై ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎ.కుమారస్వామి మాట్లాడుతూ బార్ బెంచీ సమన్వయంతో పనిచేసి కేసులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, న్యాయవాదులు వెంకటరెడ్డి, మల్లెపల్లి జగన్, అమరేందర్, వెంకటేష్, జె.లక్ష్మినారాయణ, వెంకట్‌గౌడ్, లక్ష్మణ్‌రాజ్, మల్లేష్, ఎస్.మల్లేష్, శేఖర్, తదితరులు ఉన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

టీడీపీ సీనియర్ కార్యకర్తకు సన్మానం

ఎండి గౌస్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

వనపర్తి టౌన్,మార్చి 31 ప్రభాతవార్త: వనపర్తి పట్టణానికి చెందిన టీడీపీ పార్టీ నేత ఎన్టీఆర్ అసోసియేషన్ సభ్యుడు టీడీపీ గౌస్‌ను వనపర్తి జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపలికల ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీగౌస్‌ను సన్మానం చేసేందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు బి.రాములు, వనపర్తిపట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, వనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పులవెంకటయ్య యాదవ్, నాగర్ కర్నూల్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, టీడీపీ ఉమ్మడి జిల్లా కార్యదర్శినందిమల్ల రమేష్,టీడీపీ నాయకులు కొత్త గొల్ల శంకర్ యాదవ్, బండారుగోపాల్,ఆవులశ్రీనివాసులుయాదవ్,మహ్మద్ వహీద్‌పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలి

వీపనగండ్ల,మార్చి 31 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సంపత్ రావుపల్లి గ్రామంలో కంటి వెలుగు రెండో విడత గ్రామ సర్పంచ్ మోజర్ల రామేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజబాబు పాల్గొన్నారు.చిన్నంబావి మండల కేంద్రంలో పెద్దమారు గ్రామంలో డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఎంపీడీఓరవి నారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీరివాసులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన పద్ధతులు, ప్రాజెక్టు రిపోర్టుపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్

వనపర్తి టౌన్,మార్చి 31 ప్రభాతవార్త: వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థుల ప్రయోజనార్థం, యూనివర్సిటీ సిలబస్ లో భాగంగా పరిశోధన మెథాలజీ ప్రాజెక్టు రిపోర్టుపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి డా.కె.రాజ్‌కుమార్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా.ఎం. అనురాధరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశోధనల వల్ల విజ్ఞానవంతమైన పరిశోధనల వల్ల విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుందని, నూతన పరిష్కారాలు పుట్టుకొస్తాయని, డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు పరిశోధనల పట్ల అవగాహన ఉండడం వల్ల వారిలో విజ్ఞాన వికాసం జరుగుతుందని, నిత్య జీవితంలో ఉన్నత విద్యలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు పరిశోధనల వల్ల ప్రాక్టికల్ పరిజ్ఞానం అలవడుతుందని, అర్జించిన పరిజ్ఞానాన్ని సామాజిక సమస్యల పరిష్కారానికి వినియోగించినప్పుడు ఆవిద్యకు సార్థికత ఏర్పడుతుందని,తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ఎన్.శ్రీని వాస్, సురేందర్‌రెడ్డి, రమేష్, రామ ఓబులేసు, సునీత, రఘునందన్, ఆంజనేయులు, స్వప్న, జమీల్ పాష తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగాన్ని రక్షించుకుందాం..!

వనపర్తి టెంపరీ డ్రైవర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్స్

వనపర్తి టౌన్,మార్చి 31 ప్రభాతవార్త: ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి పట్టణ కేంద్రంలో 10నిమిషాలు వాహనాలను నిలిపివేసి, టెంపరరీ డ్రైవర్స్ కార్యలయం దగ్గర కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రవాణ రంగ కార్మికుల వ్యతిరేక విధానల మీద, ప్రజా రవాణా వాహనాలకు డీజీల్ పై ఎక్సైజ్ సుంకం మినహాయింపు ఇవ్వాలని, టోల్ టాక్స్ పెంపు ప్రతిపాదన విరమించుకోవాలని, టోల్ ప్లాజా పెంపు ప్రజల పై అదనపు భారం పడుతు ఉందని, రవాణా నిత్యవసర ధరలపై ప్రభావం చూపుతుందని,మోటర్ వాహన చట్టం2019 సవరించాలని డిమాండ్ చేశారు. 2023ఏప్రిల్ 5న ఢిల్లీ మజ్జుధర్ కిషన్ సంఘర్ష్ ర్యాలీ ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజలింగం,రాజు, నిరంజన్‌గౌడ్, అశోక్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు జాతి రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

శ్రీరంగాపురం,మార్చి 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంగోలు జాతి రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలపు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి బండలాగుడు పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభిమానాలు పెద్దఎత్తున పాల్గొని తిలకించారు. ఈ పోటీలో పలు ప్రాంతాల నుండి ఏడు కాడ ఎద్దులతో పోటీల్లో పాల్గొన్నాయి. పెద్ద దగడకు సంబందించిన ఎద్దులు ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయిత్రి పృద్వీరాజ్, స్థానిక సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, నీలం బిల్డర్స్ నీలం గౌడ్, ఎంపీటీసీ పార్వతమ్మ వెంకటయ్య, పెద్దఎత్తున రైతులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలపు ప్రారంభిస్తున్న సింగిరెడ్డి వాసంతి

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

గండీడ్, మార్చి 31 ప్రభాతార్త: రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.

ఎమ్మెల్సీగా చల్లా వెంకటరామిరెడ్డి ప్రమాణ స్వీకారం

● శుభాకాంక్షలు తెలిపిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద

ఇటిక్యాల, మార్చి 31 ప్రభాతార్త: అలంపూర్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేల కోటాకింద ముఖ్యమంత్రి కెసి ఆర్ ఎమ్మెల్సీగా ఎంపిక చేయగా ఆయన ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా చల్లా వెంక టరామిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన చల్లావెంకటరామిరెడ్డిని కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇకనుండి అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో మందుకు వెళ్తుందని అలంపూర్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డిని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంద జగన్నాథం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వం

ఎమ్మెల్యే సతీమణితో మైనార్టీ సోదరులు

మక్తల్, మార్చి 31 ప్రభాతార్త: పవిత్రమైన అజ్మీర్ దర్గాను దర్శించిన నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. నారాయణపేట మైనార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు మహిమూద్ వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అక్కడ పవిత్రతను అనుసరించి నారాయణపేట జిల్లా, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా స్వామికృప ఉండాలని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలసిన దేవరకద్ర సర్పంచులు

మంత్రి కేటీఆర్‌లో సర్పంచులు

దేవరకద్ర,మార్చి31 ప్రభాతవార్త: హైద్రాబాద్‌లో శుక్రవారం ఇటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ను దేవరకద్ర మండలంలోని కొంత మంది సర్పంచు లు కలిశారు. పాలమూరు జిల్లాకు చెందిన 22 గ్రామాలకు రాష్ట్రస్థాయిలో ఆవార్డులు తీసుకోవడానికి వెళ్ళిన సర్పంచులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో పాటు దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, గుడిబండ సర్పంచ్ ఎద్దులజ్యోతి కొండారెడ్డి, గోపన్‌పల్లి సర్పంచ్ రజితలు కూడ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో వారంతా కేటీఆర్‌ను కలవడం జరిగింది.

చల్లాకు అభినందనలు

చల్లాకు అభినందనలు తెలుపుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

అలంపూర్, మార్చి 31 ప్రభాతార్త: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చల్లా వెంకట్రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన చాంబర్‌లో నూతన ఎమ్మెల్సీలతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కవిత, తక్కెలపల్లి రవిందర్‌రావు,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

రైతుబీమా చెక్కును అందజేసిన జడ్పీటిసి

గద్వాల ప్రతినిధి,మార్చి 31 ప్రభాతార్త: గట్టు మండలం చమన్‌దొడ్డి గ్రామా నికి చెందిన కుర్వ మల్లేష్ కరెంటు షాక్‌తో మరణించినందున ఆయన భార్య సరోజమ్మకు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కృషితో గట్టు మండల జడ్పీటిసి బాసుశ్యామల హనుమంతు నాయుడు, చేతుల మీదుగా 5 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మిమ్మల్ని ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కెసి ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం బల్గెర సర్పంచ్ బాసు హను మంతునాయుడు, ఎంఎటిసి రూపవతి కిష్టప్ప, చమన్‌ఖాన్‌దొడ్డి, సర్పంచ్ గోవిందమ్మ, నాగరాజు, బజారి బుగ్గన్న,తిమ్మప్ప,నర్సింలు, నాగప్ప, పూల యేసు, ఎన్. రాముడు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ షాపులను వేలం పాటలో దక్కించుకున్న టెండర్‌దారులు

గద్వాల ప్రతినిధి,మార్చి 31 ప్రభాతార్త: గట్టు మండల కేంద్రంలో 18.3.2023 రోజు నిర్వహించిన గట్టు గ్రామ పంచాయతీ షాపుల వేలంలో పాట దక్కించుకున్నటువంటి టెండర్‌దారులు వారు అగ్రిమెంట్ చేయాలని చెప్పి గ్రామ పంచాయతీ పిలవడంతో టెండర్‌దారులు గ్రామ పంచాయతీ దగ్గరకు రావడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ మూడు నెలల కిరాయి కట్టాలని చెప్పడంతో వెనుదిరిగిన షాపు యజమానులు, దీనిపై జిల్లా అధికారులు, వారు కోరిన విధంగా ఐదు నుండి 8 సంవత్సరాలు అగ్రిమెంట్‌లో పొందుపర్చాలని డిమాండ్ చేసి వెళ్లిపోవడం జరిగింది. జిల్లా అధికారులు స్పందించి త్వరగా గట్టు గ్రామ పంచాయతీకి ఆదాయం వచ్చేవిధంగా చూడాలని గట్టు గ్రామాల ప్రజల తరపున కోరారు.

గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

హాజరైన అధికారులు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి,మార్చి 31 ప్రభాతార్త: గద్వాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చూసేందుకు ప్రజలు, మున్సిపల్ కౌన్సిల్, అధికారులందరు కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం అక్షయ బంకెట్ హాల్‌లో గద్వాల మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించగా 2023,24 మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్‌లు కృషి చేయాలన్నారు. ఖర్చులు తగ్గించి, ఆదాయ వనరులు పెంచే విధంగా మున్సిపాలిటీకి అవసరమయ్యే ట్రాక్టర్లు మిషన్లు, ఇతర సామాగ్రి కొనుగోలు చేస్తే ఆదాయ వనరుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ 43 కోట్ల 1 లక్ష 15 వేలు, 22,23కు సంబంధించి మిగులు బడ్జెట్ 75 లక్షల 80 వేలు, 2023,24 అంచనా వ్యయం సవరించినఆదాయం 4301,15 లక్షలు బడ్జెట్ అంచనా వేసినట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల గురించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. రీ వెరిఫికేషన్ చేశాక అర్హులనుఆయా వార్డు సభలలో వివరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సంవత్సరాదాయము రూ. 2 లక్షలు, రేషన్ కార్డు, సొంత ఇల్లు లేకపోవుట, ఒకే కుటుంబంలో ఎక్కువ మంది కుటుంబ సభ్యులు ఉండడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని రీ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. కొంత మంది కోర్టుకు వెళ్లడం జరిగిందని కోర్టు తీర్పు అనంతరం వారికి ఇల్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, వికలాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్ రిజర్వేషన్ ప్రకారంగా ఎంపిక చేసి అనంతరం లాటరీ పద్ధతి ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మనన్‌బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్, మున్సిపల్‌కమిషనర్ నరసింహ, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత కోసమే ఆమరణ నిరాహార దీక్ష

● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మాట్లాడుతున్న బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అలంపూర్,మార్చి 31 ప్రభాతవార్త: లక్షల మంది నిరుద్యోగ యువత కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశానని అరెస్టు చేసినా కొనసాగించానని, గవర్నర్‌ను కూడా కలిశామని, త్వరలో రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేయబోతున్నానని బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పోలీసులు గ్రూప్ 1 పేపర్ లీకేజీ మీద ప్రత్యేక కేసు నమోదు చేయడం లేదన్నారు. కేసులు పెడితే కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదని, జనార్ధన్‌రెడ్డి కేవలం ప్రవీణ్‌కు 103 మార్కులు వచ్చాయన్నారు.కానీ కమిషన్ ఉద్యోగులు ముగ్గురికి 100కు పైగామార్కులు వచ్చాయని ఈ విషయం మీకు తెలియదా విద్యార్థులు రగిలిపోతున్నారన్నారు. పేపర్ లీకేజీపై పోరాటం చేస్తే కేయూ విద్యార్థులపై కేసులు పెట్టి తెల్లవారు జామున అరెస్టు చేసి తీసుకెళ్లారు. పేపర్ లీకేజీకి సంబంధించిన విషయం ముఖ్యమంత్రికి తెలియదన్నారు. ప్రవీణ్ పెన్ డ్రైవ్‌లో అనేక ప్రశ్నాపత్రాలు దొరికాయి. మరికొందరు నిందితుల ఇళ్లల్లో ప్రశ్నాపత్రాలతో పాటుజవాబులు కూడా దొరికాయి.అయినా సిగ్గు లేకుండా మళ్లీ పరీక్షలు పెడతామని కమిషన్ ఛైర్మన్ చెబుతున్నారన్నారు. వెంటనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి వెంటనే కేబినెట్ మీటింగ్ పెట్టి గవర్నర్‌కు నివేదించాలని కమిషన్ సభ్యులు వెంటనే తప్పు ఒప్పుకుని గన్‌పార్కువద్ద క్షమాపణ కోరిసిట్ అధికారులకు లొంగిపోవాలన్నారు. బీఎస్పీకి వందలాదిగా అభ్యర్థులు ఫోన్లు చేస్తున్నారని కెటిఆర్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పిఆర్‌ఓగా వ్యవహరిస్తుందన్నారు. రాజోలిలో పూడ్చే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు ఈ సమస్యను నెరవేర్చక పోవడం దారుణం. గ్రామాలకు రోడ్లులేవు, దీనిని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కెసిఆర్ తన ఫాంహౌస్‌కు నీరురావడం కోసం1891 కోట్లుఖర్చు చేసి కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మించుకున్నారు. కానీ అలంపూర్ నియోజకవర్గంలో 2 లక్షల ప్రజల కోసం తుమ్మిళ్ల ప్రాజెక్టు కోసం 800ల కోట్లు కేటాయించి కేవలం 300ల కోట్లు విడుదల చేశారు. కేవలం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, డబ్బు పంచి ఓట్లు వేసుకోవడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఏప్రిల్ 9వ తేదీన అలంపూర్ చౌరస్తాలో 50 కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కేశవరావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవిచందర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

భూత్పూర్ రూపురేఖలు మారాయి..

● కేంద్ర అవార్డులే అందుకు నిదర్శనం ● మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి31, ప్రభాతవార్త: స్వరాష్ట్రంలో భూత్పూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారాయని, మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భూత్పూర్ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.32కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.మున్సిపల్ పరిధిలో 288 డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి పేదలకు అందించామన్నారు. రూ.3కోట్లతో స్టేడియం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామన్నారు. అన్ని తండాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటుకు సైతం శంకుస్థాపన చేశామని, యుద్ధప్రాతిపదిక పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. భూత్పూర్ మున్సిపల్ కూడలి, చెరువు కట్ట, అమిస్తాపూర్ నుంచి భూత్పూర్ వరకు సెంట్రల్ లైటింగ్‌తో సుందరీకరణ పనులు చేపట్టామని గుర్తుచేశారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలుసహకారం అందించాలని కోరారు. తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వంకృషి చేస్తున్నదన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్‌బస్వరాజ్‌గౌడ్,ఎంపీడీవో,తాసిల్దార్ పాల్గొన్నారు.

కుట్ర పూరితంగానే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

మక్తల్, మార్చి 31 ప్రభాతార్త : దేశ ప్రధాని మోదీ చిరకాల మిత్రుడు ఆదాని సెల్ కంపెనీలలో వేల,కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో తెలపాలని పార్లమెంట్ సాక్షిగా రాహుల్‌గాంధి ప్రశ్నించడం వల్లనే మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనర్హత వేటు వేసిందని, నారాయణపేట డిసిసి అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధి లోక్‌సభలో ఆదాని, ప్రధాని మోదీ మధ్య ఉన్న సంబంధాన్ని ప్రశ్నిస్తూ ప్రసంగించడం వల్లనే రాహుల్‌గాంధిపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ మోదీ ప్రభుత్వం అనర్హత వేటు వేసిందన్నారు. అప్పిల్ కోసం పై కోర్టుకు వెళ్లేందుకు నెలరో జులు కోర్టు గడువు ఇచ్చినా ఆగమేఘాల మీద రాహుల్‌గాంధి పై అనర్హత వేటు వేయడమే కాకుండా, ఇంటిని ఖాళీచేయాలని నోటీసులు పంపడం మోడీ ప్రభుత్వం వికృత చేష్టలకు నిదర్శనమన్నారు. భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజల్లో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేకనే ఈ విధమైన చర్యలకు పాల్పడ్డారని వాన్నారు. 2019లో కర్ణాటకలోని కోలార్‌లో జరిగిన ఎన్నికల్లో భాగంగా రాహుల్ గాంధి దొంగలను దొంగ అని ప్రసంగించారు. అందు లో తప్పేముందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అందులో తప్పేముందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం దేశంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంటే వాటిపై ప్రశ్నిస్తున్నా రాహుల్‌గాంధిపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొడుతూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా విడల వారిగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అయిన గాని మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జి.సుధాకర్, శివకుమార్, మాజీ జడ్పీకో ఆప్షన్‌సభ్యుడు ఎండిగౌస్,మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, బాల్ రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, పేట పుర కౌన్సిలర్ ఎండి సలీం,మక్తల్ పుర కౌన్సిలర్ నారాయణ, లిచఘు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకిష్టయ్య, యూసుఫ్‌తాజ్, శ్రీనివాస్, హాసనుద్దిన్, లింగం, తచ తదితరులు పాల్గొన్నారు.

వెల్టూరు బాధితులకు న్యాయం చేయాలి

● అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న కొత్తకోట సిఐ శ్రీనివాస్‌రెడ్డి
● దాడులు చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలి
● బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

బాధితులతో మాట్లాడుతున్న యుగందర్‌గౌడ్

వినతి పత్రం సమర్పిస్తున్న రాచాల

వనపర్తి ప్రతినిధి,మార్చి 31 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో పేదల భూము లకు రక్షణ లేకుండా పోయిందని అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయడమే కాక వారిపైనే మళ్లీ కేసులు పెట్టి వేదించడం సరికాని బిసి పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇటీవల రియ ల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో గాయపడ్డ నరసింహ కుటుంబాన్ని పరామర్శించి గ్రామస్తులతో కలిసి బాధితుల భూమిని పరిశీలించి వారితో వివరాలు తెలుసుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు నర్సింహులు సాగర్‌కు వెల్లూరు గ్రామ శివా రులోని 736,738 సర్వే నంబర్లలో 6:01 ఎకరాల భూమి ఉందని ఇందులో 1:20 ఎకరాల భూమి రావాల్సి ఉందని, దీని గురించి కోర్టులో కేసు నడుస్తుందని, బాధితులకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చిందని, అయినప్పటికి మోహన్‌రావు, ప్రవీణ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వీరి పక్క భూమి కొనుగోలు చేసి,వీళ్ల భూములకు చొరబడి అక్రమంగా పోల్స్‌పోతే ప్రయత్నం చేస్తుంటే, ఇదేమిటని ప్రశ్నించిన పాపానికి నర సింహను అతని సోదరుడు సురేష్‌పై దౌర్జన్యం చేయడమే కాకుండా చెప్పుకోలేని పదాలతో బూతులు తిడుతూ తీవ్రంగా కొట్టడమే కాకుండా హత్యా యత్నం చేశారన్నారు. దీనిపై పెద్దమందడి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కొత్తకోట సిఐ శ్రీనివాస్‌రెడ్డి ప్రోద్బలంతో దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపైనే కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వనపర్తి జిల్లాలో మంత్రి ఒత్తిళ్లకు తలొగ్గి డబ్బులు ఇచ్చిన వారికే అధికారులు పని చేస్తున్నారని పేద వర్గాలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం పెద్దమందడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై హరిప్రసాద్‌కు మరోమారు ఫిర్యాదు చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెల్టూరు బాదితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్‌జెఎసి నాయకులు అంజన్నయాదవ్, శేఖర్ గౌడ్, మనిగిళ్ల శివయాదవ్, సింగర్ బాలు, గ్రామస్తులు చాకలి రమేష్, సతీష్,శేఖర్,అంజన్న, రాజు, వివేకానంద బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భూమిని పరిశీలిస్తున్న యుగందర్‌గౌడ్

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

లింగాల,మార్చి 31 ప్రభాతవార్త: విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదవ తరగతి పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సింగిల్ విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తును ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకోవాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు నాలుగు వేల విలువగల ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు పెన్నులు, హాల్ టికెట్లు పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. పదవ తరగతిలో విద్యార్థులు పరీక్షల్లో మంచి గ్రేడ్లు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విదార్థులు అంబట్‌పల్లి నుంచి పరీక్షా కేంద్రాలకు రవాణా సౌకర్యం కల్పిస్తానని సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాహెర్‌పాషా, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, ఉపసర్పంచ్ జనార్ధన్,ఎస్ఎంసి ఛైర్మన్ సాబేరా బేగం,ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఆచారి, మురళీధర్‌రెడ్డి, సుబ్బయ్య, సూర్యనారాయణ,విజయలక్ష్మి,శ్రీవాణి,ఐశ్వర్య,వహీద్, పాల్గొన్నారు.

ఎల్లయ్య సేవలు మరువలేనివి..

పెబ్బేరు,మార్చి 31 ప్రభాతవార్త: పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో వాచ్‌మెన్, స్వీపర్ గా పనిచేసిన గోనెల ఎల్లయ్య శుక్రవారం పదవీ విరమణ చెందిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీపర్ గా ఎల్లయ్య రూ.75 తో జీవితాన్ని ప్రారంభించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మంచి వ్యక్తిగా మన్ననలు పొంది మండల పరిషత్ కార్యాలయంలో కష్టసుఖాలను అనుభవించి ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి ప్రసంశలు పొంది సేవలు అందించిన ఎల్లయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ పద్మ వెంకటేష్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

శ్రమదానం చేసిన ఎస్సై, పోలీస్ సిబ్బంది

వీపనగండ్ల,మార్చి31 ప్రభాతవార్త: వీపనగండ్ల నుండి కొల్లాపూర్ వెళ్లే మార్గంలో సంగినేనిపల్లి, తూముకుంట దగ్గరలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరగడం వలన కొల్లాపూర్ వెళ్లే ఆర్టీసీ బస్సులకు, వాహనదారులకు చాలా ఇబ్బంది పడుతున్నారని శుక్రవారం ఉదయం తన సిబ్బందితో అదే దారిలో మార్నింగ్ వాకింగ్ కి వెళ్లిన ఎస్సై రామన్ గౌడ్ అది గమనించిన వెంటనే జేసీబీ సహాయంతో తన సొంత ఖర్చులతొ వాహనదారులకు ఇబ్బంది కలగకుండా కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రారెడ్డి, హోం గార్డ్ రాశేఖర్ లు పాల్గొన్నారు. రోడ్డు మధ్యలో అక్కడక్కడ గుంతలను కూడా పూడ్చేశారు. మానవత్వంతో స్థానిక ఎస్సై రామన్ గౌడ్ చేసిన శ్రమదానానికి పలువురుమండల నాయకులు,గ్రామ ప్రజలు అబినందనలు తెలిపారు.

రవాణా రంగాన్ని రక్షించుకుందాం..!

పెబ్బేరు,మార్చి 31 ప్రభాతవార్త: రవానా రంగాన్ని రక్షించుకుందామని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఊశన్న అన్నారు. శుక్రవారం ఆటో తుఫాన్ అడ్డాల దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఊశన్న మాట్లాడుతూ ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ పలుపు మేరకు పెబ్బేరు పట్టణ కేంద్రంలో 10నిమిషాలు వాహనాలను నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రవాణ రంగ కార్మికుల వ్యతిరేక విధానాల మీద ప్రజా రవాణా వాహనాలకు డీజీల్ మినహాయింపు ఇవ్వాలని, టోల్ టాక్స్ పెంపు ప్రతిపాదన విరమించుకోవాలని అన్నారు. టోల్ పెంపు ప్రజలపై అదనపు భారం పడుతుందని రవాణా నిత్యవసర ధరలపై ప్రభావం చూపుతుందని, మోటర్ వాహన చట